
# డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తా

- సమైక్య పాలనలో అనాలోచితంగా మడికొండ ఎగువన డంప్‌యార్డు ఏర్పాటు
- రూ.కోట్లు పెట్టి బీఫామ్ తెచ్చుకున్న కాంగ్రెస్ అభ్యర్థి
- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ప్రచార ఆర్భాటమే..
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- 46, 64వ డివిజన్లలో ఇంటింటా ప్రచారం
- పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి


అరూరి రమేశ్‌కు ఘనస్వాగతం పలుకుతున్న మహిళలు


దివ్యాంగుడిని పలుకరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్

మడికొండ, నవంబర్ 15: మడికొండలో డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ హామీ ఇచ్చారు. గ్రేటర్ 46, 64వ డివిజన్లలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మడికొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రూ.కోట్లు పెట్టి బీఫారం తెచ్చుకున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ర్టాల్లో ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు విశ్వాసం లేదన్నారు. నియోజకవర్గంలో గతంలో ఏ పార్టీ చేయని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్లు చెప్పారు. సమైక్య పాలనలో ముందస్తు ఆలోచన లేకుండా మడికొండకు ఎగువన డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్‌లో సీఎం అభ్యర్థి ఎవరో తెలియని పరిస్థితి ఉందన్నారు. మంత్రి కేటీఆర్ చొరవతో డంపింగ్ యార్డులో శుద్ధిచేసే పనులు ప్రారంభించామని, పీపీపీ పద్ధతిలో ప్రక్షాళన చేసి పార్కును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో రూ.2,500 కోట్లతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మూడోసారి అధికారంలోకి వస్తే పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేలా సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని చెప్పారు. రూ.10వేల నుంచి రూ.16వేల వరకు రైతుబంధు పెంచుతారని, రూ.1,250 ఉన్న గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే అందించేలా మ్యానిఫెస్టోలో పొందుపరిచామన్నారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాల కోసం శిక్షణ ఇచ్చామని, కరోనా కాలంలో ఫౌండేషన్ ద్వారా బడుగు, బలహీన వర్గాలను ఆదుకున్నామని గుర్తుచేశారు. అంబేద్కర్ సాక్షిగా డంపింగ్‌యార్డును పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రజల మధ్య ఉండే అరూరి రమేశ్‌ను ఎన్నుకోవాలని కోరారు. విలీన గ్రామాలకు రూ.400కోట్లు తీసుకొచ్చి అభివృద్ధికి పెద్దపీట వేశారని చెప్పారు. స్మార్ట్ సిటీ నుంచి రూ.100కోట్ల నిధులు సైతం విలీన గ్రామాలకే కేటాయించారని తెలిపారు. ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరూరి రమేశ్‌కు మహిళలు కోలాటం, మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. వృద్ధులు ఆప్యాయంగా పలుకరించారు. రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితాయాదవ్, కార్పొరేటర్లు ఆవాల రాధికరెడ్డి, మునిగాల సరోజన, డివిజన్ అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్, బొల్లికొండ వినోద్‌కుమార్, దువ్వ నవీన్, పోలెపల్లి రామ్మూర్తి పాల్గొన్నారు.


గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న అరూరి రమేశ్

## మ్యానిఫెస్టోకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..

హసన్‌పర్తి, నవంబర్ 15: మ్యానిఫెస్టోకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. గ్రేటర్ 65 డివిజన్‌లోని చింతగట్టులో కాయిత రఘువీరరెడ్డి ఆధ్వర్యంలో చింతగట్టు, మునిపల్లికి చెందిన సుమారు వెయ్యి మంది కాంగ్రెస్, బీజేపీ నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వివిధ పార్టీలకు చెందిన చింతరాజు, తంగెళ్లపెళ్లి కోటి, ఏరుకొండ అనిల్, ముంజ శ్రీకాంత్, అరుణ, శ్రీలక్ష్మి, ఇందిరా, సంధ్యారాణికి ఎమ్మెల్యే రమేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడారు. రాష్ట్ర రుణవిమోచన చైర్మన్ నాగుర్ల వెంకన్న, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ లలితాయాదవ్, కార్పొరేటర్ దివ్యరాణీ రాజునాయక్, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు నద్దునూరి నాగరాజు, పోలెంపల్లి మల్లేశం, దామెర సాగర్, రాముచారి, దోమల శ్రీనివాస్, నిరంజన్, ఐలయ్య, రాజ్యలక్ష్మి, అనిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సింగ్‌లాల్ వెళ్లడం నష్టమేమీ లేదు

నయీంనగర్, నవంబర్ 15: పర్వతగిరి జడ్పీటీసీ సింగ్‌లాల్ బీఆర్ఎస్ పార్టీని వీడడంతో నష్టమేమీలేదని ఆ మండల ఎస్టీ గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే అరూరి రమేశ్ నివాసంలో పర్వతగిరి మండల ఎస్టీ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు అరూరిని మర్యాద పూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ అరూరిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ప్రజలు అండగా ఉన్నంత వరకు తనకు ఏమీ కాదని అరూరి అన్నారు. ఎంపీపీలు లునావత్ కమల పంతులు, వెంకన్న నాయక్, జితేందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ యాకంతం పాల్గొన్నారు.


అరూరి రమేశ్‌తో గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు

## 'అరూరి'ని గెలిపిస్తే మరింత ప్రగతి

వర్ధన్నపేట/హసన్‌పర్తి, నవంబర్ 15: అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, రైతు సమితి మండల కన్వీనర్ అల్లమనేని మోహన్‌రావు, కౌన్సిలర్ తుమ్మల రవీందర్, పార్టీ జిల్లా నాయకలు సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, ఎండీ అన్వర్, కంజర్ల రవికుమార్, జాగిళ్ల వీరస్వామి, నాగరాజు, భాస్కర్, నవీన్‌బాబు, ప్రేమేందర్, కుమారస్వామి, శ్రావణ్, తుమ్మల శ్రీధర్ పాల్గొన్నారు. హసన్‌పర్తి గ్రామ అధ్యక్షుడు మూల దేవేందర్ ఆధ్వర్యంలో బుధవారం పద్మావతినగర్, శ్రీనివాస్‌నగర్, ఎర్రగట్టుగుట్టలో ప్రచారం నిర్వహించారు. 1వ డివిజన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీధర్, జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, తోట నాగరాజు, సమ్మయ్య, భాస్కర్, శ్రీకాంత్, ప్రవీణ్, లక్ష్మణ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఎస్వీఎస్‌కు యూజీసీ అటానమస్ హోదా


ఎస్వీఎస్ అధ్యాపకులను అభినందిస్తున్న చైర్మన్ తిరుమల్‌రావు

హసన్‌పర్తి, నవంబర్ 15: యూజీసీ విడుదల చేసిన జేఎన్‌టీయూ (హైదరాబాద్) అనుబంధంగా ఉన్న భీమారంలోని ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్ (హనుమకొండ)కు స్వయం ప్రతి పత్తి హోదాను పదేండ్లకు కల్పించిందని ఎస్వీఎస్ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ హోదా కళాశాలలోని ఇంజినీరింగ్ ఫార్మసీ, ఎంబీఏ కోర్సులకు వర్తిస్తుందని తెలిపారు. సహకరించిన అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు. ఈ గుర్తింపు వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని పేర్కొన్నారు. సిలబస్‌ను ఆధునిక పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా పాక్షికంగా మార్చుకునే వెసులుబాటు లభిస్తుందని, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతాయని తెలిపారు. వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.


ప్రెస్ మీట్‌లో మాట్లాడుతున్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు గౌడ్

## బీఆర్ఎస్‌కే గౌడ కులస్తుల మద్దతు

- అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్

ఐనవోలు, నవంబర్ 15: గౌడ కులస్తులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలువాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావు గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు పట్టాపురం ఎల్లగౌడ్ అధ్యక్షతన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు హైదరాబాద్‌లో 103 సొసైటీ కల్లు దుకాణాలను మూయించగా, బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చాక వాటిని తెరిపించిందని గుర్తుచేశారు. గౌడ కులస్తులు ఏటా చెల్లించే సుమారు రూ.20కోట్ల రకంను బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున గౌడ కులస్తులకు నీరా కేఫ్ పెట్టి, నీరాకు, గౌడ కులస్తుల గౌరవాన్ని పెంచిందన్నారు. ట్యాంక్ బాండ్‌పై స్థలం కేటాయించి, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు జీవో జారీ చేసిందని తెలిపారు. గౌడ కులస్తులకు కొకపేటలో రూ.100కోట్ల విలువైన 5 ఎకరాలకు కేటాయించిందన్నారు. కాగా, గౌడ కులస్తులు అరూరి రమేశ్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎక్కువగా సంఖ్యలో గౌడ సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు (కమ్యూనిటీ హాళ్లు) మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే అరూరికే దక్కుతుందని కొనియాడారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేశ్‌గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బూర విద్యాసాగర్‌గౌడ్, హనుమకొండ, జనగాం జిల్లాల అధ్యక్షులు శ్రీపతి, గోపి, గడ్డం రాజు, గౌడ యువజన సంఘం అధ్యక్షుడు గొడిశాల సూరజ్‌గౌడ్, హసన్‌పర్తి పీఏసీఎస్ చైర్మన్ రమేశ్‌గౌడ్, పర్వతగిరి మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్‌గౌడ్, మదన్‌గౌడ్, అంజయ్య గౌడ్, కొట నర్సయ్యగౌడ్, పట్టాపురం ఎల్లగౌడ్, బొల్లెపల్లి పరమేశ్ గౌడ్, తండ వెంకన్న, రాజేశ్, రమేశ్, సమ్మయ్య, సుధాకర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ సుభాశ్‌గౌడ్, స్పందనగౌడ్ పాల్గొన్నారు.

## 'అరూరి'ని అధిక మెజార్టీతో గెలిపిస్తాం

కాశీబుగ్గ, నవంబర్15: వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్‌కు గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్‌లోని తెలంగాణ ఉద్యమ కమిటీ 2001 మంది సభ్యులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బుధవారం అరూరిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు. కమిటీ అధ్యక్షుడు జన్ను రాంబాబు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తామంతా కారు గుర్తు ఓటు వేసి అరూరిని అధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యేగా అరూరి రెండు సార్లు భారీ మెజార్టీతో గెలిచి అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. జన్ను సారంగపాణి, సంజీవ, కొత్తకొండ భీమన్న, జన్ను కిరణ్, దామెర ఏషోబ్, జన్ను రమేశ్ మహారాజ్, రమేశ్ పాల్గొన్నారు.


అరూరి రమేశ్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి మద్దతు తెలుపుతున్న ఉద్యమకారులు

## అరూరి రమేశ్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం

పర్వతగిరి, నవంబర్ 15: బూరుగుమళ్ల శ్రీమార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు 160 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేసి బుధవారం ఆయనకు అందించారు. హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి మద్దతు ప్రకటించారు. 20 ఏండ్లుగా బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉన్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, శ్రీమార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు శ్రీనివాస్, సూరయ్య, మహేందర్, నరహరి, పరశురాములు, శేఖర్, రాజేందర్, యుగేందర్, యాకయ్య ఉన్నారు.


అరూరికి ఏకగ్రీవ తీర్మానం అందిస్తున్న బూరుగుమళ్ల పద్మశాలి సంఘం సభ్యులు